భాష్పాంజలి



కీ॥శే॥ తలసాని శంకర్ యాదవ్ గారు

జననం: 08-03-1963, మరణం: 10-06-2024

మోండా మార్కెట్ కూరగాయల వర్తక సంఘం అధ్యక్షులు

డా॥ బి.ఆర్. అంబేద్కర్ వెజిటెబుల్ కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోయిన్‌పల్లి

కరస్పాండెంట్ : క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్, శామీర్‌పేట (బ్రాంచ్)

మంచికి మారుపేరుగా నిలిచి అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించి మరెందరో జీవితాలలో వెలుగులు నింపి వారి బంగారు భవిష్యత్తుకై బాటలు వేశారు. మీ ఆకస్మిక మరణం తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ వారికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ఇవ్వాలని కోరుకుంటూ...

మీ...

Shree Constructions & Developers
Rep: T. Ravinder Yadav (Skylab)
Mettu Mahendar
Goutham Kumar Rawol

The Retail Vegetable Seller's Association
Monda Market
Gen- Sec C. Madhusudhan


Raja Rajeshwari Builder's
D.D. Colony Rep. B. Ramakrishna

T.V. Shankar Rao Bro's & Staff
Shop No. B-46
Rep CH. Srinivas (NMC)

Madishetty Giridhar
(Ex Director Bowenpally AMC)

Bopanapally Srinivas
(Addalu)

కార్యస్థలం: తేది: 20-06-2024, గురువారం మ.. 12.30 గం.లకు
మహబూబ్ కాలేజ్, S.V.I.T కన్వెన్షన్, ప్యాట్నీ సెంటర్, సికింద్రాబాద్ నందు పెద్దకర్మ జరుపబడును



కులగణన చేసి రిజర్వేషన్లు పెంచాలి

- బీసీ మేధోమదన సదస్సులో వక్తలు

ఖైరతాబాద్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో బీసీ కులగణన చేసి రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన పెంచాలని, లేనట్లయితే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని బీసీ సంఘాలు హెచ్చరించాయి. ఎన్నికల కోడ్ ముగియగానే కులగణన చేస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఆమేరకు పనులు ప్రారంభం చేయకపోవడంతో ప్రజలను చైతన్యపరచి ఉద్యమబాట పట్టనున్నట్లు తెలిపారు. బుధవారం లక్డీకాపూల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ మేధావులతో మేధోమదన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీని దృష్టిలో పెట్టుకుని దేశవ్యాప్తంగా బీసీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తించాలన్నారు. ఆయన ఇచ్చిన మాటకు విరుద్ధంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరమన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బీసీ మేధావులను చర్చలకు పిలిచి రిజర్వేషన్ల పెంపునకు మార్గదర్శకాలను విడుదల చేయాలని కోరారు. లేనట్లయితే అన్ని జిల్లాల్లో జేఏసీలను ఏర్పాటు చేసి జూలై 1 నుంచి అన్ని జిల్లాలకు బీసీ మేధావులతో బస్సు యాత్ర చేపడుతామని తెలిపారు. విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు బీసీలకు జరుగుతున్న అన్యాయంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ బీఎస్ రాములు మాట్లాడుతూ బీసీ కులగణన చేపట్టేందుకు కేవలం 15 రోజులు సరిపోతుందని, తరువాత ఏ ఎన్నికలైనా జరపాలని అన్నారు. సదస్సులో ప్రొఫెసర్లు సింహాద్రి, తిరుమల, బీసీ సంఘాల నేతలు వీజీఆర్ నారగోని, గణేష్‌చారి, సురేష్, విజయభాస్కర్‌గౌడ్, సుంకర సత్యనారాయణ, సమ్మయ్య వేణుమాధవ్, శ్రీనివాస్, విక్రమ్ పాల్గొన్నారు.

రామోజీరావు యాదిలో..

హైదరాబాద్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): పత్రికా రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప కలం యోధుడు రామోజీరావు అని సీపీఐ నేతలు కొనియాడారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో బుధవారం 'రామోజీరావు యాదిలో' పేరుతో స్మృతిగీతం సీడీని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు.

లారీ ఢీకొని ఒకరి మృతి

పంజాగుట్ట, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): రహదారి దాటుతున్న వ్యక్తిని లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం అర్ధరాత్రి పంజాగుట్ట పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన అనిల్ బిర్థార్(40) భార్య లక్ష్మీబాయి, నలుగురు కూతుళ్లతో కలిసి కొంతకాలం క్రితం నగరానికి వలస వచ్చాడు. ఖైరతాబాద్ ఎంఎస్‌మక్తాలో ఉంటూ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం అర్ధరాత్రి పంజాగుట్ట రెడ్ రోజ్ కేఫ్ ఎదురుగా రోడ్డు దాటుతుండగా పంజాగుట్ట నుంచి ఖైరతాబాద్ వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. లక్ష్మీబాయి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





మూడు కొత్త నేర చట్టాలను వెనక్కి తీసుకోవాలి

- ప్రతిపక్షాలు బలంగా ఉన్నాయి.. కేంద్రంపై ఒత్తిడి తేవాలి
- చట్టాలపై విస్తృత చర్చ జరగాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్


సమావేశంలో మాట్లాడుతున్న 'ఆంధ్రజ్యోతి' సంపాదకులు కె.శ్రీనివాస్, చిత్రంలో వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ తదితరులు

పంజాగుట్ట, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మూడు కొత్త నేర చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మహిళా, ట్రాన్స్ జెండర్ సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్చకు అవకాశం ఇవ్వకుండా, ప్రతిపక్షాలు సభలో లేకుండా చేసి ఆ చట్టాలను ఆమోదింప చేసుకున్నదని వారు ఆరోపించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'పౌర హక్కులను అణిచివేసే కొత్త నేరచట్టాలు - ఎవరి ప్రయోజనాల కోసం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. మహిళా, ట్రాన్స్ జెండర్ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పీవో డబ్ల్యూ సంధ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, ప్రజా గాయని విమలక్క, ట్రాన్స్ మహిళా హక్కుల ఉద్యమకారిణి రచన ముద్రబోయిన, సజయ, ఖలీదా పర్వీన్, గ్రామ్యా రుక్మిణీరావు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.

కేంద్రంపై ఒత్తిడి తేవాలి

ప్రస్తుతం పార్లమెంటులో ప్రతిపక్షాల బలం గట్టిగా ఉన్నందున ప్రజాచైతన్యాన్ని కలిగించి, కేంద్రంపై ఒత్తిడి వచ్చే అవకాశం ఉంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ చట్టాలను జూలై ఒకటి నుంచి అమలు చేయాలని కేంద్రం చూస్తున్నదని వారు అన్నారు. దేశంలో అనేక రాష్ట్రాలలో అనేక రకాల స్థానిక చట్టాలు ఉన్నాయని, ఏ చట్టం కింద జూలై ఒకటి తర్వాత కేసులను విచారిస్తారని అన్నారు. ఒకే దేశంలో రెండు న్యాయచట్టాలు ఉండడం అనేది గందరగోళానికి దారి తీస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టాలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీటిపై విస్తృతంగా చర్చ చేద్దామని వక్తలు పిలుపునిచ్చారు. సమావేశంలో కమిటీ ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు సత్యవతి, కృష్ణకుమారి, వసుంధర, అంకురం సుమిత్ర, బాలరాజు పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి..

భారతీయ శిక్షాస్మృతి(ఐపీసీ-1860) స్థానంలో కొత్తగా వస్తున్న భారతీయ న్యాయ సంహిత చట్టం(బీఎన్ఎస్), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్(సీపీసీ-1973)స్థానంలో భారతీయ సురక్ష సంహిత చట్టం(బీఎస్ఎస్), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్(ఐఈఏ-1872)స్థానంలో వస్తున్న భారతీయ సాక్ష్య అధినియం(బీఎస్ఏ)చట్టాల గురించి చాలామందికి తెలియదని, వాటి మీద సరైన అవగాహన లేదని 'ఆంధ్రజ్యోతి' సంపాదకులు కె.శ్రీనివాస్ అన్నారు. పార్లమెంటులో వాటిని ఆమోదించిన సమయంలో సభలో ప్రతిపక్షాలను లేకుండా చేశారని విమర్శించారు. కేంద్రం తెస్తున్న ఆ మూడు చట్టాల్లో ఏమి ఉందో కూడా కనీసం ప్రాంతీయ భాషా పత్రికలలో వివరాలు రాలేదని విచారం వ్యక్తం చేశారు. ఆ చట్టాలపై విస్తృత చర్చ జరగాలని అన్నారు. కేంద్రం అన్యాయంగా కొత్త నేర చట్టాలను తీసుకొస్తున్నదని సీనియర్ పాత్రికేయులు ఎన్.వేణుగోపాల్ అన్నారు. ఇప్పటికే దేశంలోని అన్ని న్యాయస్థానాల్లో కోట్లలో కేసులు పెండింగులో ఉన్నాయని, కొత్త చట్టం వచ్చినా, పాత చట్టం మరో 30 సంవత్సరాల వరకు ఉంటుందని, దీంతో అన్ని వర్గాలతో పాటు న్యాయస్థానాలపై కూడా పెను భారం పడుతుందని అన్నారు.




గజ్జెల అజయ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు

గజ్జెల అజయ్‌కు ప్రముఖుల నివాళి

ఖైరతాబాద్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఖైరతాబాద్ మాజీ అధ్యక్షుడు గజ్జెల అజయ్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం జలవిహార్‌లో దశదినకర్మ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే భరత్ యాదవ్, బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గజ్జెల నగేష్‌తో పాటు పలువురు ప్రముఖులు అజయ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

భూవివాదంలో జూ.ఎన్టీఆర్‌కు స్వల్ప ఊరట

హైదరాబాద్/జూబ్లీహిల్స్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీలో దాదాపు రూ.24 కోట్ల విలువైన 681 చదరపు గజాల భూవివాదంలో నటుడు జూనియర్ ఎన్టీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఆయనకు వ్యతిరేకంగా డెట్ రికవరీ ట్రైబ్యునల్ (డీఆర్టీ) జారీ చేసిన తీర్పును హైకోర్టు కొట్టేసింది. డీఆర్టీ.. ఎన్టీఆర్ వాదనలను మెరిట్ ఆధారంగా వినలేదని, ఇంప్లీడ్ పిటిషన్ దశలోనే ఆయన పిటిషన్‌ను కొట్టేసిందని.. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొంది. జూనియర్ ఎన్టీఆర్ సహా అన్ని పక్షాల వాదనలు తాజాగా మళ్లీ విని వీలైనంత వేగంగా తీర్పు ఇవ్వాలని డీఆర్టీకి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

బంజారాహిల్స్/ఖైరతాబాద్/యూసుఫ్‌గూడ/అమీర్‌పేట/సనత్‌నగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఫిలింనగర్‌లో డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సింగిరెడ్డి రోహిన్‌రెడ్డి, కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఎల్లారెడ్డిగూడలో సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీతయాదవ్, వనం శ్రీనివాస్ యాదవ్, మనోజ్ యాదవ్, ఖైరతాబాద్ గ్రంథాలయ చౌరస్తాలో కార్పొరేటర్ విజయారెడ్డి, వెంకటగిరి బడా మసీదు వద్ద కాంగ్రెస్ సీనియర్ నేత అజారుద్దీన్, డివిజన్ అధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్ కేక్ కట్ చేశారు. అమీర్‌పేట సత్యం టాకీస్ చౌరస్తాలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, బేగంపేట డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, సనత్‌నగర్‌లో డివిజన్ అధ్యక్షుడు ఆర్‌బీ నరేష్ కేక్ కట్ చేశారు.

ఎల్లమ్మ ఆలయ ఆదాయం రూ.92,29,521

అమీర్‌పేట, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయం హుండీలను బుధవారం లెక్కించారు. 81 రోజులకు సంబంధించి 18 హుండీల ద్వారా రూ. 92,29,521 ఆదాయం వచ్చినట్లు ఇన్‌చార్జి ఈవో కె.అంజనీదేవి తెలిపారు.


రివార్డులు అందుకున్న సిబ్బందితో సీపీ శ్రీనివాస్‌రెడ్డి

ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన సిబ్బందికి రివార్డులు

హైదరాబాద్ సిటీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో కష్టపడి పనిచేసి, శక్తివంచన లేకుండా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని గుర్తించి హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి రివార్డులు అందజేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని సిటీ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిబ్బందిని అభినందించి రివార్డులతో సత్కరించారు. ఎలక్షన్‌సెల్, పోస్టల్ బ్యాలెట్ వింగ్, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వుడ్, ఐటీసెల్, ఐసీసీసీ సిబ్బంది, లా అండ్ ఆర్డర్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది ఉన్నట్లు సీపీ తెలిపారు.


కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి రాష్ట్రానికి వచ్చిన బండి సంజయ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న బీజేపీ జూబ్లీహిల్స్ నేతలు ఎన్‌వీఎస్ సుభాష్, బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, ఎన్.సందీప్ తదితరులు

- యూసుఫ్‌గూడ, ఆంధ్రజ్యోతి

ప్రభుత్వ స్థలంలో సూచిక బోర్డు ఏర్పాటు


హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

బంజారాహిల్స్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు రెవెన్యూ అధికారులు సూచిక బోర్డు ఏర్పాటు చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్.13 శ్రీరామ్‌నగర్‌లో ప్రభుత్వానికి చెందిన 500 గజాల ఖాళీ స్థలం ఉంది. ఇందులో ప్రజాప్రయోజనాల కోసం నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు గతంలో పలుమార్లు విజ్ఞప్తి చేశారు. కాగా, నాలుగు రోజుల క్రితం ఓ ప్రైవేట్ వ్యక్తి స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి.విజయారెడ్డి స్థానికులతో కలిసి అడ్డుకున్నారు. దీంతో ప్రైవేట్ వ్యక్తులు అక్కడనుంచి పారిపోయారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలంటూ విజయారెడ్డి రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు షేక్‌పేట్ రెవెన్యూ అధికారులు బుధవారం సూచిక బోర్డును ఏర్పాటు చేశారు.

భాష్పాంజలి



కీ॥శే॥ తలసాని శంకర్ యాదవ్ గారు

జననం: 08-03-1963, మరణం: 10-06-2024

మోండా మార్కెట్ కూరగాయల వర్తక సంఘం అధ్యక్షులు

డా॥ బి.ఆర్. అంబేద్కర్ వెజిటేబుల్ కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోయిన్‌పల్లి
కరస్పాండెంట్ : క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్, శామీర్‌పేట (బ్రాంచ్)

మంచికి మారుపేరుగా నిలిచి అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించి
మరెందరో జీవితాలలో వెలుగులు నింపి వారి బంగారు భవిష్యత్తుకై బాటలు వేశారు.
మీ ఆకస్మిక మరణం తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ
వారికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ఇవ్వాలని కోరుకుంటూ...

మీ...

Shree Constructions & Developers
Rep: T. Ravinder Yadav (Skylab)
Mettu Mahendar
Goutham Kumar Rawol

The Retail Vegetable Seller's Association
Monda Market
Gen- Sec C. Madhusudhan

Raja Rajeshwari Builder's
D.D. Colony Rep. B. Ramakrishna

T.V. Shankar Rao Bro's & Staff
Shop No. B-46
Rep CH. Srinivas (NMC)

Madishetty Giridhar
(Ex Director Bowenpally AMC)

Bopanapally Srinivas
(Addalu)

కార్యస్థలం: తేది: 20-06-2024, గురువారం మ.. 12.30 గం.లకు
మహబూబ్ కాలేజ్, S.V.I.T కన్వెన్షన్, ప్యాట్నీ సెంటర్, సికింద్రాబాద్ నందు పెద్దకర్మ జరుపబడును

భూవివాదంలో జూనియర్ ఎన్టీఆర్‌కు ఊరట

● మళ్లీ ఎన్టీఆర్ వాదనలు విని తీర్పు ఇవ్వాలని డీఆర్టీకి హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, జూబ్లీహిల్స్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీలో దాదాపు రూ.24 కోట్ల విలువైన 681 చదరపు గజాల భూవివాదంలో నటుడు జూనియర్ ఎన్టీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఆయనకు వ్యతిరేకంగా డెట్ రికవరీ ట్రిబ్యునల్ (డీఆర్టీ) జారీ చేసిన తీర్పును హైకోర్టు కొట్టేసింది. డీఆర్టీ.. ఎన్టీఆర్ వాదనలను మెరిట్ ఆధారంగా వినలేదని, ఇంప్లీడ్ పిటిషన్ దశలోనే ఆయన పిటిషన్‌ను కొట్టేసిందని.. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొంది. జూనియర్ ఎన్టీఆర్ సహా అన్ని పక్షాల వాదనలు తాజాగా మళ్లీ విని వీలైనంత వేగంగా తీర్పు ఇవ్వాలని డీఆర్టీకి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది.

రామోజీరావు యాదిలో స్మృతిగీతం ఆవిష్కరణ

హైదరాబాద్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): పత్రికా రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప కలం యోధుడు రామోజీరావు అని సీపీఐ నేతలు కొనియాడారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో బుధవారం 'రామోజీరావు యాదిలో' పేరుతో స్మృతిగీతం సీడీని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీరావు తన తొలినాళ్లలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఉండటం గర్వకారణం అన్నారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ అనేక సవాళ్లను ఎదుర్కొని తాను అనుకున్న గమ్యానికి చేరిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి అధ్యక్షుడు పల్లె నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మూడు కొత్త నేర చట్టాలను వెనక్కి తీసుకోవాలి

● ప్రతిపక్షాలు బలంగా ఉన్నాయి.. కేంద్రంపై ఒత్తిడి తేవాలి

● చట్టాలపై విస్తృత చర్చ జరగాలి

● రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న 'ఆంధ్రజ్యోతి' సంపాదకులు కె. శ్రీనివాస్, చిత్రంలో వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ తదితరులు

పంజాగుట్ట, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మూడు కొత్త నేర చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మహిళా, ట్రాన్స్ జెండర్ సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్చకు అవకాశం ఇవ్వకుండా, ప్రతిపక్షాలు సభలో లేకుండా చేసి ఆ చట్టాలను ఆమోదింప చేసుకున్నదని వారు ఆరోపించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'పౌర హక్కులను అణిచివేసే కొత్త నేరచట్టాలు - ఎవరి ప్రయోజనాల కోసం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. మహిళా, ట్రాన్స్ జెండర్ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పీవో డబ్ల్యూ సంధ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, ప్రజా గాయని విమలక్క, ట్రాన్స్ మహిళా హక్కుల ఉద్యమకారిణి రచన ముద్రబోయిన, సజయ, ఖలీదా పర్వీన్, గ్రామ్యా రుక్మిణీరావు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.

కేంద్రంపై ఒత్తిడి తేవాలి

ప్రస్తుతం పార్లమెంటులో ప్రతిపక్షాల బలం గట్టిగా ఉన్నందున ప్రజాచైతన్యాన్ని కలిగించి, కేంద్రంపై ఒత్తిడి వచ్చే అవకాశం ఉంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ చట్టాలను జూలై ఒకటి నుంచి అమలు చేయాలని కేంద్రం చూస్తున్నదని వారు అన్నారు. దేశంలో అనేక రాష్ట్రాలలో అనేక రకాల స్థానిక చట్టాలు ఉన్నాయని, ఏ చట్టం కింద జూలై ఒకటి తర్వాత కేసులను విచారిస్తారని అన్నారు. ఒకే దేశంలో రెండు న్యాయచట్టాలు ఉండడం అనేది గందరగోళానికి దారి తీస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టాలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్కువ సమయం ఉన్నా వీటిపై విస్తృతంగా ప్రచారం, చర్చ చేద్దామని వక్తలు పిలుపునిచ్చారు. సమావేశంలో కమిటీ ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు సత్యవతి, కృష్ణకుమారి, వసుంధర, అంకురం సుమిత్ర, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి..

భారతీయ శిక్షాస్మృతి(ఐపీసీ-1860)స్థానంలో కొత్తగా వస్తున్న భారతీయ న్యాయ సంహిత చట్టం(బీఎన్ఎస్), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్(సీపీసీ-1973)స్థానంలో భారతీయ సురక్ష సంహిత చట్టం(బీఎస్ఎస్), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్(ఐఈఏ-1872)స్థానంలో వస్తున్న భారతీయ సాక్ష్య అధినియం(బీఎస్ఏ)చట్టాల గురించి చాలామందికి తెలియదని, వాటి మీద సరైన అవగాహన లేదని 'ఆంధ్రజ్యోతి' సంపాదకులు కె.శ్రీనివాస్ అన్నారు. పార్లమెంటులో వాటిని ఆమోదించిన సమయంలో సభలో ప్రతిపక్షాలను లేకుండా చేశారని విమర్శించారు. కేంద్రం తెస్తున్న ఆ మూడు చట్టాల్లో ఏమి ఉందో కూడా కనీసం ప్రాంతీయ భాషా పత్రికలలో వివరాలు రాలేదని విచారం వ్యక్తం చేశారు. ఆ చట్టాలపై విస్తృత చర్చ జరగాలని అన్నారు. కేంద్రం అన్యాయంగా కొత్త నేర చట్టాలను తీసుకొస్తున్నదని వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశంలోని అన్ని న్యాయస్థానాల్లో కోట్లలో కేసులు పెండింగులో ఉన్నాయని, కొత్త చట్టం వచ్చినా, పాత చట్టం మరో 30 సంవత్సరాల వరకు ఉంటుందని, దీంతో అన్ని వర్గాలతో పాటు న్యాయస్థానాలపై కూడా పెనుభారం పడుతుందని అన్నారు.

ఘనంగా ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం



సికిల్ సెల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్, జంపన ప్రతాప్

బోయిన్‌పల్లి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): సికిల్ సెల్ సాధారణంగా వారసత్వంగా వచ్చే హిమోగ్లోబిన్ సంబంధిత రక్త రుగ్మతల సమూహం అని, గిరిజన ప్రాంత ప్రజలకు గిరిజన విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమియాపై మరింతగా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవ అవగాహన కార్యక్రమాలు బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ లాలూ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీగణేష్, జంపనప్రతాప్, హైదరాబాద్ జిల్లా ట్రైబల్ డెవలప్‌మెంట్ అధికారి కోటాజీ గోని ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ క్రీడాకారులను ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ అధికారిణి జ్యోతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ డాక్టర్ స్పుజోనా, టీడబ్ల్యూ స్పోర్ట్స్ అధికారిణి జ్యోతి అమృత, నీలిమ, ఎల్లమ్మ, రఘుమారెడ్డి పాల్గొన్నారు.

మాణికేశ్వరినగర్‌లో ప్రభుత్వ ఆస్పత్రిని నిర్మించాలి

తార్నాక, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): మాణికేశ్వరనగర్ బస్తీవాసుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మాణికేశ్వరినగర్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి చొరవ తీసుకోవాలని కోరుతూ శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ అధ్యక్షుడు గండికోటకుమార్ బుధవారం జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గండికోట కుమార్ మాట్లాడుతూ అధికంగా నిరుపేద, మధ్యతరగతి ప్రజలుండే మాణికేశ్వరినగర్ బస్తీలో ప్రభుత్వ ఆస్పత్రితోపాటు, ఐటీఐ కాలేజీని నిర్మించాలని కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా గత కొంతకాలంగా మాణికేశ్వరినగర్‌లో ఉత్పన్నమవుతున్న డ్రైనేజీ సమస్య, విద్యుత్ స్తంభాల సమస్యను డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకువెళ్లామని, దానికి ఆమె సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో 60 కిలోల గంజాయి పట్టివేత

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో 60 కిలోల గంజాయి సరుకును జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. బుధవారం సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రైల్వే డీఎస్పీ జావెద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాం నెంబర్‌2లో ఆగి ఉన్న విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో బుధవారం సికింద్రాబాద్ జీఆర్పీ సీఐ సాయిఈశ్వర్‌గౌడ్, ఆర్పీఎఫ్ సీఐ సరస్వత్‌లతో పాటు ఆర్పీఎఫ్ ఎస్సై సుబ్బారావు క లిసి తనిఖీ చేశారు. ఒడిశాకు చెందిన దిలీప్‌కుమార్ (34) వద్ద ట్రాలీ బ్యాగు కనిపించడంతో పోలీసులు తనిఖీ చేశారు అందులో 60కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ వ్యవహారంలో ఢిల్లీకి చెందిన తపాన్, బిజయ్ వ్యక్తులకు గంజాయి సరుకు ఇవ్వడానికి ఢిల్లీ వెళుతున్నట్లు తెలిపాడు. ప్రస్తుతం తపాన్, బిజయ్‌లు పరారీలో ఉన్నారని రైల్వే పోలీసులు తెలిపారు. రూ.15లక్షల విలువ చేసే 60 కిలోల గంజాయి సరుకును స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేశారు.

ప్రేమపేరుతో బాలికపై లైంగిక వేధింపులు

● యువకుడితోపాటు సహకరించిన మహిళ అరెస్టు

బౌద్ధనగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రేమపేరుతో బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన యువకుడితోపాటు సహకరించిన మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. చిలకలగూడ పోలీసులు తెలిపిన ప్రకారం.. నార్త్ లాలాగూడలో నివసించే బాలిక(14) తల్లి చనిపోవడంతో అమ్మమ్మ వద్ద ఉంటుంది. 2022లో అమ్మమ్మకు ఆరోగ్యం క్షీణించడంతో బాలిక మెట్టుగూడలోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లింది. అక్కడ మల్కాజిగిరి మీర్జాలగూడకు చెందిన సాయికృష్ణ(25)తో పరిచయం ఏర్పడింది. దీంతో యువకుడు నేరుగా బాలిక ఇంటికి వెళ్లి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయం తెలిసిన బాలిక పెద్దమ్మ పాతబస్తీలోని ఎంబీ ఫౌండేషన్‌లో చేర్పించింది. యువకుడికి బాలికను కలిసే అవకాశం రాలేదు. 2024 జనవరిలో బాలిక సీతాఫల్‌మండి మేడిబావిలోని అమన్‌వేదిక రెయిన్‌బో హోం బాలికల ఆశ్రమంలో చేరింది. అక్కడి మహిళా ఉద్యోగి లక్ష్మి ఫోన్‌తో సాయికృష్ణతో మాట్లాడింది. ఈనెల 10న సాయికృష్ణ వచ్చి బాలికను బయటకు తీసుకెళ్లి సెల్‌ఫోన్, సిమ్‌కార్డు ఇచ్చి పంపాడు. విషయం తెలుసుకున్న బాలిక పెద్దమ్మ ఈనెల 11న చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సాయికృష్ణతో పాటు లక్ష్మిని అరెస్ట్ చేశారు.

ఏసీ రిపేర్ కోసం ఫోన్ చేస్తే..

రూ.2.11లక్షలు కొల్లగొట్టిన సైబర్ నేరగాడు

హైదరాబాద్ సిటీ, జూన్ 19(ఆంధ్రజ్యోతి): ఏసీ రిపేర్ కోసమని కస్టమర్ కేర్‌కు ఫోన్ చేసిన వృద్ధుడిని ట్రాప్ చేసిన సైబర్ నేరగాడు అతని బ్యాంకు ఖాతా నుంచి రూ.2.11లక్షలు కొల్లగొట్టాడు. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన 62ఏళ్ల వృద్ధుడు తన ఏసీ రిపేర్‌కు రావడంతో మరమ్మతులు చేయడానికి సామ్‌సంగ్ కస్టమర్ కేర్ నంబర్ కోసం గూగుల్‌లో వెతికాడు. అతనికి ఒక నంబర్ కనిపించగా, దానికి ఫోన్ చేసిన బాధితుడు సమస్య చెప్పాడు. ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియని వ్యక్తి 'ముందుగా మీరు ఆన్‌లైన్‌లో 5 రూపాయలు పంపండి అప్పుడే మీ కంప్లైంట్ మా వద్ద రిజిస్టర్ అవుతుంది. ఆ తర్వాత టెక్నీషియన్ వచ్చి ఏసీ మరమ్మతులు చేస్తారు' అని నమ్మించాడు. అతని మాటలు నమ్మిన బాధితుడు యూపీఐ ఐడీని ఓపెన్ చేసి అతను చెప్పిన విధంగా చేశాడు. ఆ తర్వాత మెసేజ్‌లు చూసుకుంటే అతని బ్యాంకు ఖాతాలోని డబ్బులు డెబిట్ అయినట్లు తెలిసింది. దాంతో బాధితుడు అతనికి ఫోన్ చేసి ఇదేంటని నిలదీశాడు. దీంతో 'మీ డబ్బులు తిరిగి మీ ఖాతాకు బదిలీ చేస్తాను. అందుకు మీరు మీ మొబైల్ నుంచి కాకుండా వేరే నంబర్ నుంచి ఫోన్ చేయండి' అని చెప్పాడు. ఒక లింక్ వస్తుంది దాన్ని క్లిక్ చేయండి అని చెప్పడంతో బాధితుడు వాళ్ల అమ్మగారి ఫోన్ నంబర్ చెప్పాడు. ఆ నంబర్‌కు సామ్‌సంగ్ నుంచి వచ్చినట్లు ఒక లింక్ వచ్చింది. నిజంగానే కస్టమర్ కేర్ సర్వీస్ నుంచి వచ్చినట్లు ఉందని భావించిన బాధితుడు ఆ లింక్‌ను క్లిక్ చేసి అవతలి వ్యక్తి చెప్పినట్లుగా యూపీఐ ఐడీ వివరాలతో పాటు అన్ని వివరాలు నమోదు చేశాడు. ఆ తర్వాత వారి అమ్మ ఖాతా నుంచి కూడా డబ్బులు డెబిట్ అయ్యాయి. ఇలా మొత్తం రూ. 2.11లక్షలు డెబిట్ అవడం, అవతలి వ్యక్తి కాల్ కట్ చేయడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన సిబ్బందికి రివార్డులు

హైదరాబాద్ సిటీ, జూన్ 19(ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో కష్టపడి పనిచేసి, శక్తివంచన లేకుండా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని గుర్తించి హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి రివార్డులు అందజేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని సిటీ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిబ్బందిని అభినందించి రివార్డులతో సత్కరించారు. ఎలక్షన్‌సెల్, పోస్టల్ బ్యాలెట్ వింగ్, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్, ఐటీసెల్, ఐసీసీసీ సిబ్బంది, లా అండ్ ఆర్డర్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది ఉన్నట్లు సీపీ తెలిపారు.

లోపాలు ఎత్తిచూపితే కేసులా?

● జర్నలిస్ట్ రేవతిపై కేసు ఉపసంహరించుకోవాలి: టీజేఎఫ్

హైదరాబాద్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపిన జర్నలిస్ట్ రేవతిపై పోలీసు కేసు పెట్టడం తగదని తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం(టీజేఎఫ్) పేర్కొంది. సమస్యను పరిష్కరించాల్సిన టీజీఎస్‌పీడీసీఎల్ ఆమెను టార్గెట్ చేయడం ఏమిటని ప్రశ్నించింది. రేవతిపై పెట్టిన కేసును ఉపసహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని టీజేఎఫ్ అధ్యక్షుడు పల్లె రవికుమార్‌గౌడ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహేశ్వరం మహేంద్రలు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా అడుగులు వేయాల్సిందిపోయి కేసు పెట్టడాన్ని ఖండిస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి డీజీపీకి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్రజాసమస్యలపై జర్నలిస్టు వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ స్పందిస్తారని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారం దిశగా ప్రయత్నిస్తారని పేర్కొన్నారు. ఆ కోవలోనే జర్నలిస్ట్ రేవతి ఓ విద్యుత్ వినియోగదారు చెప్పిన సమస్యను ప్రస్తావిస్తూ దాని తీవ్రతను చెప్పేందుకే ఎక్స్ వేదికగా ప్రశ్నించారని, రేవతికి టీజేఎఫ్ అండగా నిలుస్తుందని వారు వెల్లడించారు.

తలసానిని పరామర్శించిన మైనంపల్లి హనుమంతరావు

మారేడుపల్లి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను బుధవారం పలువురు నాయకులు పరామర్శించారు. ఇటీవల తన సోదరుడు తలసాని శంకర్‌యాదవ్ మరణించగా, బుధవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు వెస్ట్ మారేడుపల్లిలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి పరామర్శించారు. మైనార్టీ నాయకులు హనుమాన్, జమీర్, బొల్లారం కార్పొరేటర్ జితేంద్రనాథ్, బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ తదితరులు ఉన్నారు.

రైళ్లలో చోరీలు చేస్తున్న ఇద్దరి అరెస్టు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్థులను కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కాచిగూడ జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావేద్, కాచిగూడ జీఆర్పీ సీఐ ఎల్లప్పలు తెలిపిన వివరాల ప్రకారం.. హర్యానాకు చెందిన ఆజాద్ ఖాన్ (30) బోరబండలోని రెస్టారెంట్‌లో పనిచేస్తున్నాడు. సరూర్‌నగర్‌కు చెందిన పఠాన్ వసీం ఖాన్(33) క్యాటరింగ్ పనిచేస్తున్నారు. ఇద్దరూ స్నేహితులు. ఆజాద్‌ఖాన్ రెస్టారెంట్‌లో పనిచేసినప్పటికీ ఆశించినంత డబ్బు సంపాదించలేకపోతున్నాడు. వసీంఖాన్ తన వ్యాపారంలో తీవ్రంగా నష్టపోవడంతో ఇద్దరూ కలిసి సులువుగా డబ్బు సంపాదించేందుకు చెడు మార్గాలకు అలవాటుపడ్డారు. ఆజాద్ ఖాన్ కర్నాటకలోని వాడి రైల్వే పోలీస్ స్టేషన్‌లో పలు కేసులలో అరెస్టు అయ్యాడు. ఇద్దరూ కలిసి రైళ్లలో చోరీలకు పాల్పడేవారు. కాచిగూడ ఏరియాలో రైళ్లలో చోరీలకు పాల్పడుతుండడంతో అనుమానంతో ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించగా, పలు రైళ్లలో నేరాలు చేశామని విచారణలో ఒప్పుకున్నారు. నిందితుల నుంచి 74.12 గ్రాముల బంగారు ఆభరణాలు, 9సెల్‌ఫోన్లు, ఒక ఆపిల్ ట్యాబ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.